# దేవునితో నా దైనిక నడక

# 12

## ఇతర యోచనలు (2)

### దైవ కటాక్షము

కనీసం "లేఖనానుసారమైన" రెండు పదాలు లేఖనాల్లో కన్పించవు: "ముగ్గురైయున్న" మరియు "దైవ కటాక్షము" – అనేవి. దేవుడు "దేవత్వమైయున్నాడు." లేఖనాల్లో ఒక్కసారి కూడా వ్రాయబడకపోయినా, "దైవ కటాక్షమనేది" ప్రతి పేజీలోను బయలుపరచబడింది (ఫిలిప్పీ. 2:13, 27; 2 కొరింథీ. 3:5; 1 థెస్స. 3:11; 1 కొరింథీ. 10:11-13). యాకోబు యిలా అన్నాడు: "-నిశ్చయముగా యెహోవా ఈ స్థలమందున్నాడు; అది నాకు తెలియక పోయెను" (ఆది. 28:16). "మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరి గాని ... అది మేలుకే దేవుడు ఉద్దేశించెను" (ఆది. 50:20ఎ) అని యోసేపు అన్నాడు. "నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుమని" మొర్దకై ఎస్తేరును హెచ్చరించాడు (ఎస్తేరు 4:14బి). పిచ్చుకలలో ఒకటైనా దేవుని సెలవు లేక నేలను పడదు అని ప్రభువైన యేసు తెలిపారు (మత్తయి 10:29-31); మీ తల వెంట్రుకలన్నియు లెక్కింపబడియున్నవి. "జనములు చేదనుండి జారు బిందువులవంటివి" (యెషయా 40:15ఎ). దైవ కటాక్షము యొక్క పరిశీలన మనస్సును విస్తరింపజేసి హృదయాన్ని ఆదరిస్తుంది.

దేవుడు మంచివాడు. దేవుడు ఈవుల ప్రదాత. సాతాను సజీవంగా ఉండి పని చేస్తున్నాడు కాని దేవుడు "చేపలు పట్టను" వెళ్లలేదు. ఆయన కూడా మన జీవితాల్లో పని చేస్తున్నాడు. క్రైస్తవ్యం దేయిజం (అంటే దేవుడు మన జీవితాల్లో పని చేయడు అనే తత్వం) కాదు. దేవుడు నిజంగా చనిపోయినట్టే చాలామంది క్రైస్తవులు బ్రతుకుతారు. అయినా ఆదివారం వచ్చేసరికి దేవుని సహాయం కొరకు మనం వేడుకుంటాం.

వారు కోరిన విధంగా ప్రార్థనలకు జవాబు పొందేదిగా అనేకులు దైవ కటాక్షాన్ని గూర్చి ఆలోచిస్తూ ఉంటారు. తాను నిర్దోషియైయున్నా, తన అన్నలచేత అమ్మబడియు, ఐగుప్తు చెరలో ఉన్నప్పుడు యోసేపు దైవ కటాక్షమును గూర్చి ఆలోచింపకపోయి ఉండవచ్చు! తాను ప్రేమించినవారిని దేవుడు శిక్షిస్తాడు (హెబ్రీ. 12:5-11). సమస్యలనుండి తొలిగింపబడి ఎల్లప్పుడు ఆత్మ సంబంధమైన ఆధిక్యతలో ఉండే స్థితి విషయమై జాగ్రత్త. దూరంలో ఉన్నట్టే దైవ కటాక్షాన్ని నీవు చూడగలవు. దీవెన కలిగినప్పుడు సమస్తమైన ఘనత, స్తుతి, కృతజ్ఞతలు దేవునికే సమర్పించు.

"తన ఆశ్చర్య కార్యాలను జరిగించడానికి, దేవుడు మర్మమైన విధానంలో సంచరిస్తాడు."[1] లేఖనాల్లో ఉన్న 667 విన్నపాల్లో 654కు ప్రత్యేకించిన జవాబులున్నాయి. ప్రార్థన దైవ కటాక్షము అనేవి వేరుచేయబడవు. దైవ కటాక్షమంతా అప్పటికప్పుడే కన్పించదు. భవిష్యత్తు (ప్రస్తుతం కూడా)

లోఁణనగియున్న శక్తితో గర్భము ధరించినదై ఉంటుంది. ఒక ప్రత్యేకమైన సంగతి సంభవించేవరకు ఏదైనా జరుగవచ్చు! "ఏది కానైయుందో అది కానైయుంది, లేదా అది మరొక విధంగా ఉంటుందని" కొందరంటారు. మరోవిధంగా ఉంటుందని నీకు ఎలా తెలుసు? "సుభోదయం. నేను దేవుణ్ణి. ఈ రోజు నీ సమస్యలన్నిటిని నేనే చేపట్టబోతున్నాను. ఈ రోజు గొప్పగా ఆనందించు". దేవుడు పని చేస్తున్నాడు. ఆయన (నేను కలిసి) నా సమస్యలన్నిటిని చేపట్టగలడు. మనం దేవుని జతగా పనిచేయాలి! మన భారాలను మనం భరించుకోవాలి (గలతీ. 6:5). దేవుడు లేకుండ, మనవలన కాదు; మనం లేకుండ, దేవుడు చేయడు. మనం సెలవులోలేం. వలలో చిక్కినట్టున్న లోకంలో మనం దేవునితో పని చేస్తున్నాం. దైవ కటాక్షము బాధ్యతనుండి తప్పించుకునే మార్గం కాదు. అది "సమస్తం దేవునిమీద మోపడం" కాదు. ఆయనతో మనం అత్యధికంగా సంతృప్తి చెందినప్పుడు, మనయందు దేవుడు అత్యధికంగా మహిమపరచబడతాడు. దేవునికి తన్ను తాను అర్పించుకున్నవాడు, దేవునిని తన కొరకు తెచ్చుకున్నవాడైయుంటాడు.

## ఉపవాసం

"ఉపవాసము" మరియు "విందు చేయడం" అనేవాటిని గూర్చి ప్రభువైన యేసు బోధించాడు. "నీవు ఉపవాసమున్నప్పుడు" అని ఆయన అన్నాడు (మత్తయి 6:16ఎ). బైబిల్లో గొప్ప కథానాయకులనేకమంది ఉపవాసమున్నారు. ఉపవాస ప్రార్థనలు లేకుండ కొన్ని సంగతులు జరుగవు అని ప్రభువు చెప్పాడు (మత్తయి 17:21). ఆది సంఘం ఉపవాసముంది (అపొ. 13:1-3; 14:23). ఉపవాసం దేవుని కొరకుగా చేస్తున్నది. దేవుని గూర్చిన మన జ్ఞానం తగ్గినప్పుడు, ఉపవాసం తగ్గిపోతుంది ఉపవాసం "లోపలికి" కాదు. ఉపవాసం చేయడం కష్టం; సరియైన కారణం కొరకు ఉపవాసం చేయడం మరీ కష్టం. తమ ఉపవాసాలను బట్టి యూదా ప్రజలను దేవుడు దోషులని తీర్పు తీర్చాడు (యెషయా 58). వేషధారణను ప్రభువైన యేసు తప్పుగా తీర్పు తీర్చాడు (మత్తయి 6). ఉపవాసం మన ప్రార్థనలకు జవాబును సంపాదించి పెట్టదు.

లిబరల్ భావాలకు చెందినవారు ఉపవాసానికి "చోటు" యిస్తారుగాని – తీవ్రమైన పద్ధతికి కాదు (40 రోజులకు కాదు). ఆధ్యాత్మిక స్థితి కేవలం ప్రదర్శన కాదు భక్తిగా ఉన్నట్టు వేషం కొత్తదనానికి, వెర్రి భ్రమకు సంబంధించిందై యుండకూడదు. లేఖనంలో ఉపవాసం రహస్యంగా జరిగేదే. అది ఒక ప్రత్యేకమైన సమయాన, ప్రత్యేక కారణంతో చేసేది. ప్రార్థించడం లేఖనాలను ధ్యానించేవాటివలె అది సాధారణంగా లేక దైనికంగా చేసేది కాదు – ఆత్మ నిగ్రహానికి ఉపవాసమనేది దేవుడిచ్చు తర్ఫీదు. ఎక్కువ మేలును పొందడానికి తక్కువ మేలైనవాటిని మనం యిచ్చివేయాలి (1 కొరింథీ. 7:1-5). ఉపవాసమంటే అహాన్ని చంపుకోడం.

విందులకు సమయముంది, ఉపవాసాలకు కూడా సమయముంది. రెండింటిని జరిగించు! నీవు ఒక్కసారే ముసలివాడవౌతావు. **జీవితాన్ని దృఢంగా ముగించు!**

# పరలోకం

## (కొలస్సీ. 3:1-4)

"క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు. భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము" (2 కొరింథీ. 4:18; 5:1).

పరలోకం! చార్లెస్ హెడ్జే (నీవు కూడా) పరలోకంలో ఉండాలని దేవుని కోర్కైయై యున్నదనడం, నాకైతే బహు అద్భుతమైన నమ్మశక్యం కాని సత్యమైయుంది! "యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని" దేవుడు కోరుతున్నాడు (2 పేతురు 3:9); "ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు" (1 తిమోతి 2:4). ఎందుకు? మనం పరలోకానికి చెందినవారం కాదు; మనం దానికి పాత్రులమూ కాదు. ఎవడును దేవుని ముఖం చూచి బ్రదుకనేరడు. ఏది కాకపోయినా, క్రీస్తునందు, క్రీస్తునుబట్టి - మనం దేవుని సముఖంలోనే ఉంటాం! దావీదువలె, ఈలాటి జ్ఞానం నాకు అందనిది (కీర్తన. 139:6). మనం దేవుడైయుండం, అయితే దేవునిచే మనం ఆహ్వానించబడతాం. మన పరిమితమైన మనస్సులు దీనిని గ్రహింపజాలవు; మన బాష దీనిని వ్యక్తపరచలేదు. ఇది బహు ఆనందదాయకమైనది. ... లొంగజేయునదైయుంది. ఆశ్చర్యమైన కృప! దేవునికి మాత్రమే మహిమ కలుగునుగాక!

### పరలోకం వెళ్లాలనే కోర్కె మనం కలిగియుండాలి

దేవునితో మన దైనిక నడక పరలోకంలోనే అంతమవ్వాలి! తరువాత జీవితం తరువాత తలంపై ఉండకూడదు. ఎవడును తటాలున పరలోకంలో మేల్కొనలేడు. "ప్రతివాడు పరలోకం వెళ్లాలని కోర్కె కలిగియుంటాడు గాని ఎవడును చావను యిష్టపడడు" అని ఒక వ్యక్తి సరదాగా అన్నాడు. గనుక మన ప్రతిపాదన దిద్దబడాలి: "భూమిమీద అన్నిటికంటె ఎక్కువగా పరలోకం వెళ్లాలనే కోర్కె కలిగియుండాలి." అది సవాలు! ఆది సంఘం పరలోకపు భావనతో ముందుగా ఆవరించబడియుండేది, కాని పరలోకపు సిద్ధాంతం నేడు బహుగా తృణీకరించినట్టు కన్పించే సిద్ధాంతమైంది.

పరలోకానికి సంబంధించిన మన భావనతోను, మన దైనిక నడకతోను - యిది

కీలకమైన పాయింటైయుంది. సమస్య మనలను పరలోకానికి తీసికొని వెళ్లేది కాదు, కాని పరలోకం మనలోనికి తెచ్చుకునేదే అయ్యింది.

"పరలోకానికి ఏమయింది?" అనే వ్యాసం టైమ్ పత్రిక ప్రచురణలో – దాని లోపలి భాగంలో చర్చించబడింది కవర్ పేజీలోను ఈ ప్రశ్న అడిగారు.[2] మతం "లోపల" ఉంది; ఆధ్యాత్మికత ఆధునిక చిహ్నంగా ఉంది. ఏదియెలాగున్నా, పరలోకాన్ని గూర్చిన పలుకు ఏమీలేదు. మనం ఆటలను గూర్చి, వాతావరణం గూర్చి, స్టాక్ మార్కెట్టును గూర్చి మాట్లాడతాం – పరలోకమును గూర్చి కాదు. దేవదూతలు "లోపల" ఉన్నారు; అయితే వారి గృహమైన "పరలోకము" బయట ఉంది. హెబ్రీలో "దూతలంటే" – "వర్తమానికులని" అర్థం. వారిని పంపిన దేవునియందు శ్రద్ధకలిగియుండ కుండ దేవదూతలంటే మనం ఎలా ఆకర్షితులమై యుంటాం? మనం వేషధారులమై యున్నామని టైమ్ మనలను నిందించింది.

మతం మీద మనకున్న ఆకర్షణ జ్ఞానహీనత మరియు మూఢ నమ్మకంమీదనే ఆధారపడింది గాని లేఖనాలమీదను, సత్యంమీదను ఆధారపడింది కాదు. తమ భుజాలమీద "సంరక్షక దూతలు" వారి ముంజేతులమీద "ప్రార్థనా కడియాలు" ధరించుకుంటారే గాని వారి జీవితాలు మార్పు లేకుండగనే నిలిచియుంటాయి. ప్రజలు మర్మమైన వాటియందే గాని లోతైన విశ్వాసమునందు కోర్కెలేనివారైయున్నారు. టైమ్‌లో చేయబడిన ప్రతిపాదన మన దృష్టిని ఆకర్షించాలి! నమ్మకస్థులైన అనేకమంది విశ్వాసులు కూడుకొని సహవాసాన్ని పరలోకాన్ని గూర్చిన ప్రస్తావన లేకుండానే అనుభవిస్తూ ఉంటారు. దీన్ని ఎదుర్కొందాం: మనం "ఇంటిపై ఆశగలవారం" కాదు. ఇక్కడ భూమిమీద బహు ఎక్కువ పెట్టుబడి పెట్టియున్నాం. జీవితం దేనికొరకో అనేదానిమీద కాదు, మనం జీవించడానికి ఎంతో ఎక్కువైనది మనచుట్టు ఉంది. మనకు కావలసినదంతా యిక్కడిదే అయ్యున్నట్టయితే, విడిచి వెళ్లడం కష్టంగా ఉంటుంది.

పరలోకాన్ని గూర్చిన పాటలు కొద్దిగాను అభిప్రాయ పూరితంగాను ఉంటాయి. కేవలం పేదలు, త్రోసివేయబడినవారు మాత్రమే పరలోకాన్ని గూర్చి వ్రాస్తారు పాడతారు కూడ. దాన్ని "యిక్కడే భూమిమీద సాధించినట్టు" విజయం సాధించిన జనులు భావిస్తూ ఉంటారు. నేను చాల చిన్నవాడనైయున్నప్పుడు, "అనుదినం పరలోకాన్ని గూర్చి ముప్పై నిమిషాలు ఆలోచించు" అనే ఒక ప్రతిపాదనను చదివాను, అది నాలో అంటుకుపోయింది. చిన్నతనంలో దాని అర్థం నేను గ్రహించలేకపోయాను; యిప్పుడు నాకు ముసలితనం వస్తుండగా, అది నాకు ఎంతో అర్థాన్ని యిస్తుంది. "నీ గుడారపు తాళ్లు లోతుగా దిగగొట్టవద్దు!" ఆది సంఘం ప్రార్థించుతూ, "మారనాతా!" ("ప్రభువైన యేసూ, రమ్ము!") అని అరిచేది. "ప్రభువైన యేసూ, రమ్ము" అంటూ క్రొత్త నిబంధన అంతమౌతుంది (ప్రకటన 22:20బి). భవిష్యత్తుకు నిరీక్షణ ఎక్కడ లేదో, అక్కడ ప్రస్తుతానికి శక్తి లేదు. సమస్య మనలను పరలోకానికి కొనిపోవడం కాదు, పరలోకాన్ని మనలోనికి తీసికొని రావడమే.

## నేను నరకం వెళ్లగోరను గనుక పరలోకం వెళ్లగోరతాను

"నరకం" అనే నాల్గు అక్షరాల మాట వినడంతోనే జనులు ఉక్కిరి బిక్కిరియైపోతారు. మన నాగరికతలో "లేదు, లేదు" అనేది బహిష్కరింపబడిన పదమైయుంది. మన నవ

సమాజపు భావనకు నరకమనేది చాలా పురాతన కాలపు తత్వమైయుంది. ఉగ్రత, తీర్పు, బాధ్యత అనేవి "వెలుపటివి." "కఠినమైన ప్రసంగం వెలుపటిది." ఏదియెలాగున్నా, పరలోకము నరకమనేవి కలిసి నిలుస్తాయి లేక పడిపోతాయి. ఒకటి మరియొకదానిని అధికార పూర్వకంగా కోరతాయి. ప్రజలు దాన్ని గూర్చి ఏమనుకున్నా, "నరకం" బైబిల్లో ఉంది. నరకం మీద ప్రసంగాలు తరచుగా అనుమతించబడడం లేదు. పరలోకం మీద కొన్ని ప్రసంగాలు మాత్రమే ఉన్నాయి. 550 వచనాలలో (KJV) పరలోకాన్ని గూర్చి 582 రిఫరెన్సులు ఉన్నాయి. పరలోకం మీద, క్రైస్తవులతో చేర్చి, జనులకు ఎందుకు శ్రద్ధ తగ్గుతుంది? ఎందుకంటె యిక్కడ భూమిమీద జీవితం హాయిగా ఉంది గనుకనా?

"నరకం" అనేది లేఖనాల్లో యింకను ఉంది. ప్రభువైన యేసు ఏమి విశ్వసించాడో దాన్ని కాదంటూ ఆయనయందు నమ్మికయుంచగలవా? ఆయన నరకమునందు విశ్వాసముంచాడు. బైబిలు లేఖికులందరి కంటెను ఎక్కువగా ఆయన నరకాన్ని గూర్చి ఉపదేశించాడు. "నరకం" అనేది KJVలో "మరణమని," "పాతాళమని," "వేదనకరమైన స్థలమనే" పలు ప్రయోగాలు చేయబడ్డాయి. ఏదియెలాగున్నా, "నరక వేదన" అనే ప్రత్యేకమైన పదం క్రొత్త నిబంధనలో పన్నెండు సార్లు కన్పిస్తుంది. ఆ పన్నెండింటిలో ప్రభువైన యేసు ఆ పదాన్ని పదకొండు సార్లు ఉపయోగించాడు! (మత్తయి 5:22; 10:28; 18:9; 23:33లను చదువు). నరకం తీవ్రమైనదైయుంది. నీవు నరకానికి వెళ్లవచ్చు, నేను నరకానికి వెళ్లవచ్చు.

నవ నాగరికత సార్వత్రికమనే భావంతో (అంటే అందరు రక్షింపబడతారనే భావనతో) మింగివేయబడింది. "దేవుడు నిన్ను నరకానికి పోనియ్యనొల్లనంత ఉత్తముడు. నీవు కూడా నరకానికి పోలేనంత మంచివాడవు" అని సార్వత్రికత్వం అన్నది. ఆ ప్రతిపాదన తప్పుడుది మాత్రమే గాక దేవదూషణకరమైనదైయుంది. "చాలినంత మంచి" ఎన్నడు లేదు. సమాధికి ఆ వైపున నేను 99.999999999 శాతపు నా జీవితం గడపవలసి ఉన్నందున, నేను చావకముందే ఎక్కడికి వెళ్లబోతున్నానో నేను తెలిసికోవలసిన అవసరం ఉంది! పరలోకం కొరకు నీవు భూమిమీద ఏమి చేస్తున్నావ్? నేను పరలోకం వెళ్లగోరు తున్నాను ఎందుకంటే నేను నరకం వెళ్లగోరడం లేదు.

## పరలోకం లేకుండ భూలోకానికి అర్థం ఉండదు

క్రైస్తవ హతసాక్షిగా స్తెఫను మనలను ప్రోత్సాహపరచుతున్నాడు. క్రీస్తు ప్రభువువలెనే మొదటి క్రైస్తవ హతసాక్షి తన శత్రువులను క్షమిస్తున్నాడు (అపో. 7:60). ఆహా, ఏలాటి విశ్వాసము! ఏలాటి ధైర్యము! అది అతడు ఎలా చేయగలిగాడు? "అయితే అతడు పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను యేసు దేవుని కుడిపార్శ్వమందు నిలిచియుండుటను చూచి" (అపో. 7:55). పరలోకం మన హృదయంలో ఉన్నప్పుడే, భూమిమీద మన దృష్టి సరిగా ఉంటుంది. పరలోకాన్ని కేవలం పది సెకండ్లే చూడగలిగినట్లయితే, భూలోకం సమస్యగా యికను మిగిలియుండదు (2 కొరింథీ. 4:16–18).

"అతడు పరలోకాన్ని ఎంతగా మనస్కరించుతూ ఉంటాడంటే, భూసంబంధమైనదేదీ

తనకు విలువగా కన్పించదు" అనే ఒక వ్యక్తిని గూర్చి నేను విన్నాను. పరలోక సంబంధమైన మనస్సును పిల్లతనపు ఆదర్శ ప్రదర్శనంతో అపార్థం చేయవద్దు. నీవు అత్యధికంగా పరలోకపు ధాన్యం కలిగియుండలేవు! భూమిమీద పరలోక సంబంధమైన మనస్సు కలిగియుండడం బహు ఆచరణ యోగ్యమైనదై యుంటుంది. లోక సంబంధమైన క్రైస్తవుల మధ్య, యిలా తరచుగా చెప్పబడుతుంది: "అతడు ఎంతగా భూ సంబంధియంటే పరలోకానికే పనికిరాడు." ప్రభువైన యేసు పరలోక సంబంధమైన మనస్సుగలవాడు. స్తెఫను లోక సంబంధమైనవాటిని చేపట్టడానికి పరలోకంవైపు చూచాడు. పౌలు తనకున్న వాటినన్నిటిని పెంటతో సమానంగా ఎంచుకున్నాడు (ఫిలిప్పీ. 3:7, 8).

తన మరణానికి కొన్ని సంవత్సరాల ముందుగా, మన ప్రియతమ సోదరుడు లానీ హెన్నింగర్ మన వ్యక్తిగతమైన విశ్వాసాన్ని గూర్చిన సంక్షిప్త ప్రతిపాదనను చేయుమని మనలను సంఘ బులిటన్ ఆర్టికల్‌లో సవాలు చేశాడు.[3] నీవు ఎక్కడ ప్రారంభిస్తావ్? నీవు దేన్ని చేర్చుతావ్? దీన్ని గూర్చి కొద్ది దినాలు ఆలోచించుదని అతడు మనలను సవాలు చేశాడు, అప్పుడు మన హృదయంలో దాగియున్నవాటిని వ్రాయుమని అతడు కోరాడు. అప్పుడు తిరిగి చదవడానికి దాన్ని తీసికొని, దిద్ది, మార్చుకోమని అతడు చెప్పాడు. పరలోకం లేకుండ భూలోకం ఏ అర్థాన్ని యివ్వదు.

## పరలోకం ఒక స్థలం - అయినా స్థలం కంటె మిన్నయైన, ఒక వ్యక్తి

ఎదురు చూచిన దానిని అధిగమించే అనుభవాలుగల ఒకే స్థలం పరలోకం. మన సంభవాలు, సెలవులు శీతోష్ణస్థితికి భిన్నమైనవి. ఎదురు చూచినది అంతటి తరువాత, అనేక విషయాలలో నిరాశచెంది వస్తాం. పరలోకం మాత్రం నిరాశపరచదు! మనం పరలోకాన్ని తక్కువగా అంచనా వేయకూడదు. అది కేవలం పరలోకపు విశ్రాంతి కాలం కన్న మించినదైయుంది. పరలోకంలో ప్రధానమైన పరిచర్య ఆరాధన. పరలోక మహిమలకు సాటిగా ప్రాతినిధ్యమిచ్చేది భూమిమీద ఏదీ ఉండదు. పరలోకపు దేవునికంటె కొందరు ఎక్కువగా పరలోకపు "బంగారాన్ని" కోరతారు! బంగారు వీధికున్న నిజమైన ప్రయోజనం ఏమిటి? నరునికి ఏది అమూల్యమయ్యిందో పరలోకంలో అది నేలపై పరచేదిలా ఉండిపోతుంది. ముత్యాల గుమ్మాలు, సూర్యకాంతముతో కూడిన గోడలుంటే ఏమంట? మన రత్నాలలో అమూల్యమైనవి పరలోకపు గోడలకు గుమ్మాలకు వాడబడినట్టు చెప్పబడ్డాయి. ఈ మహిమను నరుడు వర్ణించలేడు. అది రమ్యంగాను, సమాధాన కరంగాను, అద్భుతంగాను ఉంటుంది! మనం దేనికొరకు ఎదురు చూడాలో మనం ఎరిగియుండాలి! మనం నిజంగా దానికొరకు ఎదురు చూడాలి. భూమి మన సొంతం కాదు, మన యిల్లు కాదు. మనం ఈ లోకంలో యాత్రికులం, పరదేశులం, పరవాసులం అనే విషయం మనం అనుదినం జ్ఞాపకం ఉంచుకోవాలి.

స్థలం కంటె ఎక్కువగా, పరలోకం ప్రసన్నతయైయుంది. పరలోకపు మహిమ దేవుని ప్రసన్నతయైయుంది. భూమిమీదనున్న నరుడు దేవుని చూచి బ్రదుకడు. పరలోకంలో మనం

దేవుని చూడవచ్చు, దేవునితో జీవించవచ్చు, అయినా బ్రదుకవచ్చు! సర్వశక్తుడు, అనంతుడు, నిత్యుడు సర్వాధిపతియగు పరిశుద్ధ దేవుని అక్షరార్థమైన ప్రసన్నతవలన పరలోకపు ఆనందం వస్తుంది! ఆయన మన దేవుడై, మనము ఆయన ప్రజలమైయుంటాం (ప్రకటన 21:1-3).

స్థలం కంటెను మిన్నగా పరలోకం ఒక వ్యక్తియైయున్నాడు. నా ప్రభువైన యేసు అక్కడ ఉంటాడు. దేవాలయం అక్కడ ఏదీ ఉండదు, దేవుడును గొర్రెపిల్లయు దానికి దేవాలయమైయుంటారు (ప్రకటన 21:22). గొర్రెపిల్ల దీపమైకూడా ఉంటుంది (ప్రకటన 21:23; KJV). "ప్రభువైన యేసుకు కనిపించే మానవుడు చేసిన గాయపు మచ్చలే పరలోకమందు ఉంటాయని" ఒక వ్యక్తి అన్నాడు. నరావతారంలో, యేసునందు దేవుడు మానవ జాతితో చేరాడు (యోహాను 1:14; హెబ్రీ. 2:16-18; 4:14-16). తాను భూమిమీదికి రాకముందు ఎలాగున్నాడో అలాగే యేసు పరలోకానికి తిరిగి వెళ్లలేదు. ఆయన పునరుత్థానుడయ్యాడు. వెనుకకు మారలేదు. మనం దేవుడు కాము. ఆయన వదలి వచ్చినట్టే యేసు తిరిగి వెళ్లియున్నట్టయితే, మానవ జాతికి ఏ విధమైన నిరీక్షణ ఉండేది కాదు. నరావతారంలో, యేసు శాశ్వతంగా మానవ జాతితో చేరిపోయాడు. ఆయన పునరుత్థానాన్నిబట్టి మన పునరుత్థానానికి గ్యారంటీ యివ్వబడింది (యోహాను 11:25, 26; రోమా 6:5; అపొ. 2:32; 1 పేతురు 1:3; 1 కొరింథీ. 15:1-3, 14, 17, 19, 20-23; రోమా 8:23).

నరుడు దేవుని కొరకు, పరలోకం కొరకు సృజింపబడ్డాడు. పరలోకమే యిల్లు! మనం యిక్కడివారం కాకపోయినా, క్రైస్తవ్యం నివసించిన ఏకైక స్థలం భూలోకమే. పరలోకాన్ని సంపాదించుకోవాలన్నా, పోగొట్టుకోవాలన్నా భూమిమీదనే. ఇప్పుడు మనకు జీవం లేకపోతే అక్కడ మనకు జీవం ఉండదు. ఆయన మన కొరకు దేన్ని సిద్ధం చేస్తున్నాడో, దాని కొరకు ఆయన మనలను సిద్ధపరచుతున్నాడు. జీవితంలోని నా స్థాయిలో, దాన్ని నేను పోగొట్టుకోలేనంత విస్తారంగా దానికై పెట్టుబడిపెట్టాను. నా చిన్ననాటినుండి నేను బైబిలు కథానాయకులను కలిసికోవాలని ఆశపడుతున్నాను. కాలక్రమంలో గొప్ప పరిశుద్ధులు భూమిమీద నా జీవితాన్ని దీవించారు. అనుదినం, మరణంవలన, నా పెట్టుబడి పెరుగుతుంది. నేను యింటికి పోగోరుతున్నాను! అది ఎంతటి మరో కలయికయై ఉంటుందో!

పరలోకంలో మనం ఒకరినొకరం తెలిసికోగలమా? అవును! మనం ఒకరినొకరం ఎలా తెలిసికొంటాం? మనం కేవలం సంఖ్యలం మాత్రమే కాదు! పరలోకంలో ఒకరి నొకరం ఎరుగకయుంటే, పరలోకం ఎలాటి జంతు ప్రదర్శనశాలయై ఉంటుందో! "నీవెవరివి?" "నాకు తెలియదు." నీవు యితరులను ఎరుగలేకపోతే, నిన్ను నీవు ఎరుగలేకయుంటావు! ఆదినుండి దేవుడుగాని లేక నరుడుగాని ప్రతిదానికి పేరు పెట్టాడు. దేవుడు తండ్రి, యేసు దేవుని కుమారుడు. దేవదూతలకు పేర్లున్నాయి. ప్రభువైన యేసు మోషే ఏలీయాలతో గుర్తించబడ్డాడు (మత్తయి 17:3-5). మనలనుండి మనం తప్పించుకునే మార్గమేలేదు. నేను ఉండగలిగిన రూపమేత్తై, హద్దే అనే వ్యక్తి మాత్రమే. ఇంతకు సత్యమేమంటే, మనం పరలోకం చేరేవరకు ఇతరులను మనం ఎరుగలేం, మనలను మనం ఎరుగలేం!

## పరలోకం నేనే

పరలోకం అంటే కేవలం మనం వెళ్లే చోటు మాత్రమే కాదు; మనం అక్కడ ఉండవలసినదై యుంది. నేను అలసిపోయాను. అరవై ఎనిమిది సంవత్సరాలుగా నన్ను నేను భరించుకొంటూనే వస్తున్నా. నేను అనుదినం పాపం చేసి దైనిక జీవిత విధానంలో లోపం కలిగినవాడనైయున్నాను. "ఆత్మ సిద్ధమేగాని శరీరం బలహీనంగా ఉంది" (మత్తయి 26:41బి ?). నేను అలసట చెందిన దానియందు అలసట చెందాను. నేను ప్రభువైన యేసులా ఉండాలని కోరి ఎంతగానో ప్రయాసపడుతున్నాను. అయినా ఎంతో ఘోరంగా పతనమౌతున్నాను. పరలోకం దాన్ని మార్చుతుంది, ఎందుకంటె పరలోకం మనలను మార్చుతుంది! హల్లెలూయా! "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1 యోహాను 3:2). దేవునికొక్కడికి మాత్రమే మహిమ కలుగును గాక!

> మనం పరలోకం చేరుకొనక మునుపు పరలోకం మనలను చేరుకొంటుంది. విశ్వాసి పరలోకంలో ఉండక ముందు పరలోకం విశ్వాసిలో ఉంటుంది. నేను క్రీస్తు ప్రభువునై ఉండబోవడంలేదు. కాని నేను ఆయనను పోలియుంటాను.

## వచ్చి, నాతో నడువుము.

> "ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము" (1 థెస్స. 4:17).

---

సూచనలు

[1]William Cowper, "God Moves in a Mysterious Way," *Songs of Faith and Praise,* comp. and ed., Alton H.Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [2]Richard N. Ostling, et al., "Does Heaven Exist?" *Time* (24 March 1997), 70-78. [3]Lanny Henninger, "Reflections," *Outreach,* University Avenue Church of Christ, Austin, Texas (28 October 1990).